'ప్లాపీ చిరాయుః' అన్న సామెతకి దగ్గరగా,

పాపం చేస్తే సంక్రమించే నరకాల్లో ఒకటిగా, ఆ 'రేషను' షాపు ముందు నాలుగు కొల్లేటి చాంతాళ్ళ పొడవుగా 'క్యూ' ఉంది.

వెళ్ళే వాళ్ళు వెళ్తున్నారు.

'క్యూ'ని చిన్నబుచ్చటం ఇష్టం లేనట్లు కొత్తవాళ్ళు వచ్చి జేరుతున్నారు.

ఇంతా జేసి ఆ రోజు 'కిర్సనాయిలు వచ్చినది' అన్న బోర్డు చూశాకనే 'క్యూకి' తోక పెరిగింది. ఆ పెరగటం రావణ లంకలో హనుమంతులవారి తోకలా ఎదిగింది.

ఆఫీసుల కెళ్ళేవాళ్ళంతా ఈ 'వార్త' అందగానే ఆఘమేఘాలమీద డబ్బాలతో వచ్చేశారు. ఆ డబ్బాల్లో ఎన్నో రకాలు....ఎర్రవీ, తెల్లవీ, నీలంవీ, ఆకుపచ్చవీ ఇట్లా సోనోవిజన్, పానావిజన్, టెక్నికలర్స్‌లో రకరకాల దుస్తుల్లో, ఆ రేషను షాపు ముందు ప్రదేశం ఓ చిన్నసైజు యాత్రాస్థలంగా మారిపోయింది.

రేషను షాపు యజమాని ధర్మరాజుగారు పక్షపాతం లేని మనిషి.

ఆడ, మగ అంతా ఒకే 'క్యూ'లో రావాలనే రివాజు పెట్టేశాడెప్పుడో.

రివాజు తప్పిన వాళ్లని చూడగానే యమధర్మరాజయి పోతాడాయన. పక్కన పద్దులు రాసుకునే చిదంబరం అనే చిత్రగుప్తుడిలాంటి గుమాస్తా ఆయన కేకలకి చెయ్యి వణికి పెద్ద అంకెలు, అక్షరాలు రాసేస్తుంటాడు. మధ్య మధ్య ముక్కుమీద జారిపోయే కళ్లజోడుని పైకి తోసుకుంటూ "ఒక్కళ్లు .... ఒక్కళ్లు చెప్పినట్టు చెయ్యరుగదా...." అని గొణుక్కుంటూ వుంటాడు లోలోపల.

మధ్య మధ్య వాళ్లకేసి మిర్రి మిర్రి చూస్తుంటాడు.

బి.పి. మరీ ఎక్కువయితే కలం వదిలేసి "ఏయ్... నీక్కాదయ్యా చెప్పేది? ఓయ్ ముసలమ్మా నిన్నే....లే....అక్కడ్నుంచీ తప్పుకో ముందు....వెళ్లు-క్యూలో నిలబడు....ఊఁ." అంటూ బుల్‌డాగ్‌లా జనంమీద విరుచుకు పడతాడు.

అప్పుడు ధర్మరాజుగారు కాస్త ప్రశాంతంగా కూర్చుని చుట్టవెలిగించుకుంటారు.

'సరుకు' వచ్చినప్పుడల్లా కన్పించే సీను యిదే.

డైలాగులూ అవే!

జనం అలవాటు పడిపోయి, హారను కొట్టినా తప్పుకోని ఆలమందల్లాఅయిపోయేరు!

అలాంటి తరుణంలో — సూర్యుడైనా కనికరించాడు కాదు.

రూల్సు ప్రకారం నడిచే ఆఫీసరులా వేడిగా, వేగంగా ఆకాశంలో అనూరుడి సారథ్యంలో సాగిపోతున్నాడు.

'మెమో' అందుకున్న గుమాస్తాల్లా చమటలు కక్కుతున్నారు క్యూలో జనం. 'అబ్బ.. క్యూ కదిలి చావదేం' అనుకుంటూ గడియారాలు చూసుకుంటున్నారు.

'ఇవాళ లేటయితే ఇ.ఎలో, ఎస్.ఎలో, ి.ఎ లో తప్పద'నుకుంటున్నారు. (ఎరన్డ్ ివ్, సిక్ లీవ్, క్యాజువల్ లీవు)



ిలబడి, నిలబడి సిక్ అయిపోతున్నారు. ిరీక్షణ యెంత వికృతమైన బాధ కలిగిస్తు ో వాళ్ళ మొహాలు చూసి తెల్సుకోవచ !

ంతలో—పట్టపగలు భువిమీదకి దిగి వచి ి దివ్యకాంతలా ఓ అందమయిన అవ ్యి చేతిలో కిర్సనాయలు డబ్బాతో రావ ం చూసి 'క్యూ' అలసట, విసుగు

మర్చిపోయింది. కళ్ళు పెద్దవి చేసుకుంది.

అన్ని వయసులూ అటు చూశాయి.

మగ మనసులు పులకించాయి. ఆడ మూతులు వంకర్లు తిరిగాయి.

'హా — హతవిధీ! అప్సరసలక్కూడా కిర్సనాయల క్యూ తప్పలేదా....! అని దుఃఖపడిందో పడుచువాడి పూర్‌హార్ట్! (బీద మనసు)

సరిగ్గాఅతని దగ్గరకొచ్చే ఆగిందా మెరుపు.

పడుచువాడి హార్టు బీటు—కళ్ళలోంచి కనిపిస్తోంది.

"యస్....మీకే కదూ....నేను చెప్పి

వె్పాను? మూత వదులయింది బాగు చేయించుకొస్తాననీ....అప్పుడు మీ వెనకెవరూ లేరు."

పడుచువాడి పేరు ప్రకాశరావ్.

అతని మొహంలో ఆ క్షణాన అయిదు వేల వాట్ల బల్బుల్లు వెలిగాయి.

"ఆఁ....అవును .... మీ పేరు కూడా చెప్పారు...." అన్నాడు గడుసుగా.

వెంటనే "కరెక్టు-అనూరాధ అన్చెప్పాను! భలే జ్ఞాపకశక్తి మీది....మరి క్యూలోనుంచో మంటారా! మనముందు ఇరవైమంది కూడా

కాటూరు రవీంద్ర త్రివిక్రం

లేరు," అంది అనూరాధ.

"వై నాట్?" అంటూ తన ముందు  స్త జాగా చేశాడు. వెంటనే నిలబడింది.

'క్యూ' కుతూహలంగా చూస్తోంది.

'అమ్మాయి యిందాక వచ్చినట్టు  దే' అవి ముందువాళ్లు బుర్ర గోక్కుంటున రు. 'పోన్లే మనకెందుకు' లెమ్మని మొహాలు  ప్పు కున్నారు.



వెనకవాళ్ళు 'ఏమిటో యీ ( మా,' అనుకుంటున్నారు అక్కసుగా.

'ఆడది కదండీ-వాళ్ళకి ప్రెఫరెన్  ండక పోతే ఎలా? వాళ్ళు మైనారిటీ వర్గ  కదా మరీ' వెధవజోకు విసిరి తనే నవ్వు  న్నాడు ఒకడు బట్టతల తడుముకుంటూ.

"ఆడదానికి కాదు బ్రదర్-అందా  ప్రెఫ రెన్స్! ఆ అప్సర బదులు ఓ ముసల్ది  వస్తే జాగా యిచ్చేవాడా ఆ కుర్రాడు?" ల  క్‌తో మాజిక్ ప్రశ్న వేశాడు మరో డబ్బా

"అసలు మనమంతా యెందుకు  ళ్ళు మూసుకోవాలి? గెట్ బ్యాక్ అని బిగ్గ  అరి చేద్దాం...." ఒక విప్లవ వీరుడు  ఆ  శంగా అన్నాడు.

అతని జబ్బమీద మృదుగావుగా తట్టి "టేకిట్ ఈజీ సన్" అన్నాడు మహర్షిలా తెల్లజుట్టు పెంచుకున్న వృద్ధుడు.

కుర్రాడు సీరియస్‌గా చూసి "మీలాంటి బ్రేకులు ఉండబట్టే ప్రగతి బండికి ప్రతి చోటా అడ్డంకులేర్పడుతున్నాయ్. ఈక్వాలిటీ సమతాభావం విలువ యెందుకు గుర్తించరు ఆడవాళ్ళు?" గద్దించాడు.

"సమతాభావంకన్నా ముందు సమరస భావం కావాలి. సమరానికన్నా శాంతికి విలు వెక్కువ....నిన్ను కన్నది అమ్మ అని మర్చి పోకు. ప్రతి చెట్టూ నీడ యిస్తుంది. ప్రతి తల్లీ ప్రేమ పంచుతుంది. పడతి అంటే రేపటి తల్లి...."

"స్వామీజీ! శాంతం..శాంతం....భరించ లేనీ బోరు! ఇహ ఆపండి. నేను పెయింట్ కాగల ప్రమాదం ఉంది' చేతులు జోడించాడు నక్సలైటు.

మహర్షి పెదవుల్లో నవ్వు పూసింది.

'క్యూ' కదిలింది.

* * *

"మీరెందులో పనిచేస్తున్నారు?"

"కెనరా బాంక్! మీరు?"

"ఇన్‌కమ్‌టాక్స్"

"ఏమిటి అందులో?"

"డైరెక్టు యు. డి. సి."

"మరి క్యూలో నిలుచున్నారేం?"

"అదేమిటీ- క్యూలో కూర్చోవాలా?"

కిసుక్కున నవ్వు.

"కాదండీ-మీకు ప్రెవిలేజెస్ ఉంటా యంటారుగా...."

"అంటుంటే నేను వింటుంటా! కానీ-అలాంటివి వాడుకుని మాటి మాటికీ కాలరు లేపటం నా కసహ్యం."

"గుడ్ ప్రిన్సిపుల్స్...."

"థాంక్స్...."

"కానీ-మీ కెవరూ సర్టిఫికేట్లు యివ్వరు!"

"ఛార్జిషీట్లు యివ్వకపోతే చాలు కద?"

"సిన్సియర్ థాంక్స్...." డబ్బా మూత బిగిస్తూ అంది అనూరాధ.

"ఎందుకో ..." తనుకూడా క్యూలోంచి నిండు డబ్బాతో బయటకొచ్చి ప్రశ్నిం చాడు.

"ఎందుకో మీకు తెలుసు!" గడుసుగా చూస్తూ అంది.

"ఓహ్ అవా! నాదేముందీ....మీరు అవ కాశం యిచ్చారు. నేను కోఆపరేట్ చేశాను." మూత బిగించేశాడు.

ఇద్దరూ పక్క పక్కనే నడవసాగారు.

"మీ పేరు చెప్పలేదు."

"మీరు అడగలేదు!"

"ఇప్పుడు అడుగుతున్నాగా?"

"ప్రకాశరావ్. దగ్గరవాళ్ళు ప్రకాష్ అంటారు...."

"ఇప్పుడు నేను మీకు దగ్గరగానే ఉన్నాగా? అందుకని ప్రకాశంగారూఅంటాను. ఓ. కే?"

"నా పేరుకంత ముసలితనం అంటగట్టా రేమిటి?"

"మైగాడ్-మీతో మాట్లాటం చాలా కష్టం. సరే! ప్రకాశ్‌గారూ అంటాను."


"మీరు 'గారూ' అంటూ రాగాలు తీస్తా నంటే నాకేం అభ్యంతరం లేదు!"

"చచ్చాంరా దేవుడా! మీతో మీ ఆవిడ యెన్ని కష్టాలు పడుతోందో కానీ ...."

"కరెక్షన్. పడటంలేదు! పడబోతోంది."

"అంటే ప్రవరాఖ్యులన్నమాట?"

"తప్పు పోలిక - ప్రవరాఖ్యుడికి పెళ్ల



యింది! నేనింకా బ్రహ్మచారినే!"

"మరీ కిర్సనాయలు దబ్బా!"

"మా ఇంటిగలాయనకు పక్షవాత ఆవిడ ఆయన్ని కనిపెట్టుకుని ఉండాలి. వా కెవరూ లేరు పాపం! అందుకనీ...."

"ఎంత మంచి మనసు మీదీ!"

సడన్‌గా ఆగి, ఛాతీమీద తడుముకున్నా ప్రకాశ్‌రావ్.

"ఏమిటీ-ఏమైందీ?" అంది అనూర అర్థంగాక.

"మీరిచ్చిన సర్టిఫికేటు అందుకుం లేదోనని మనసు నడుగుతున్నాను."

"చమత్కారులే" అంది కన్నులింతలు చేసుకు నవ్వుతూ.

ఇద్దరూ నవ్వుల్తో ముందుకు సాగార

"నేను యెక్స్‌టెన్షన్ నెంబరు నైన్‌ ఉంటాను. మీరెప్పుడైనా మాట్లాడొచ్చు శివాజీనగర్ బ్రాంచి మాది...."

"నైన్-నాకు లక్కీ నెందరు! థాంక్ ఫర్ యువర్ కర్టెసీ...."

"కర్టెసీ కాదు-సిన్సియర్‌గానే చెబుతున్నా మీ మాటలు వింటానికి బావుంటాయ్. అప్ప డప్పుడు ఫోను చేస్తుండండి."

"ఎప్పుడూ వద్దనేగా అర్థం?"

"మీతో ఏం మాట్లాడినా డేంజరే! స మీ యిష్టం. ఎప్పుడైనా ఫోను చెయండి లంచ్ అవర్‌లో అయితే మంచిది."

"అలాగే చేస్తాను....కానీ, నన్ను లంచ్‌ పిలవాల్సి ఉంటుంది."

"ష్యూర్...."

విడిపోయారు.

అనూరాధ నడుస్తోంది.

ప్రకాశరావు నడుస్తున్నాడు.

ఇద్దరూ చెరో వైపు! 'మనసుల ట్రాఫిక్‌లో ఏది యెక్కడ 'హలో! అంటుందో తెలియదు కదా!' అనుకున్నాడు ప్రకాశం.

* * *

"మీకో విడ్డూరం తెలుసా?"

ఏమిటన్నట్లు అనూరాధ కేసి చూశాడు ప్రకారం.

"సైంటిస్టుల కంటే కల్తీ చేసే వాళ్లే తెలివయినవాళ్లు! యెంత పర్‌ఫెక్ట్‌గా చేస్తారంటే, సైంటిస్టు కూడా కల్తీ తిండి తినకతప్పదు" గల గల నవ్వింది.

ప్రకాశానికి కూడా నవ్వొచ్చింది. కల్తీ మీద నవ్వొచ్చే కథలు అతనూ కొన్ని చెప్పాడు. ఆమె నవ్వింది.

ఇద్దరూ పక్కపక్కనే నడుస్తున్నారు.

మధ్య మధ్య ఆమె కొంగు వంటికి తగుల్తోంది. తగిలినప్పుడల్లా వళ్లు ఝల్లుమంటోంది.

గత ఆరునెల్లుగా ఆమె కొంగు రోజుకొక్కసారయినా తగుల్తూనే ఉంది!

'ఇలా జీవితమంతా తగుల్తూ ఉంటే బాగుండును' అని ఊహల్లోకి జారిపోయే పరధ్యానపు ప్రకాశానికి, ఆమె గొంతు మేలుకొలుపు పాడేది.

ఇద్దరూ వెళ్లి సిమెంటు బెంచీమీద కూర్చొని చుట్టూ చూశారు. పార్కులోంచి సాయంత్రం పారిపోతోంది. చల్లగాలి పరిసరాలతో ఆడుకుంటోంది.

అతని చూపులు ఆమెకేసి తిరిగాయి.

ఆమె చూపులు దూరంగా దిగంతాల వైపు ఉన్నాయి.

ప్రకాశం తన మనసు నెలా విప్పాలా అని తబ్బిబ్బవుతున్నాడు.

ఇలాంటప్పుడు మాటలెందుకు కరువౌతాయా అనిపిస్తుందతనికి.

నిజానికి-అతనితో జీవితం పంచుకోవాలని కలలుగన్న పడతుల్ని లోగడ అందంగా నిరాకరించాడు. అతనికి భార్య కాగల వ్యక్తి మీద కొన్ని ఊహాలు ఉన్నాయి. ఆ ఊహలకు సరిపోయేలా-ఇన్నాళ్లకు కనుపించిన మొదటి వ్యక్తి అనూరాధ.

తనతో ఆమె ప్రవర్తనబట్టి చూస్తే - తనతో జీవితం పంచుకోవాలనే కోరికతో ఉన్నట్టే కనుపిస్తుంది. ఎంతయినా ఆడది గనుక తనకు తానుగా బయడ పడదు. తనే అడగాలి.

ఆమె చూపుల్లో-మాటల్లో-నడవడిలో - యెక్కడా యెప్పుడూ తనకి వ్యతిరేకత స్ఫురించలేదు! ఇంకెందుకు సంకోచం?!

ఆమె చటుక్కున అతనికేసి తిరిగి "అన్నట్లు మీకో సంగతి చెప్పలేదు కదూ?" అంది. ప్రకాశం చెప్పబోయేది మింగేసి "ఏమిటది?" అన్నాడు.

"పెద్ద జోక్‌లే!" నవ్వుతూ అంది.

"ఏమిటదీ?" అన్నాడు నవ్వుమొహంతో ప్రకాశం.

"మా బ్రాంచి మేనేజర్ లేడూ? ఇవాళ పిలిచి సీరియస్‌గా 'మిస్ అనూరాధా! చాలా రోజుల్నుంచీ మీకో సంగతి చెప్పాలనుకుంటున్నాను. ఐ మీన్ అడగాలనుకుంటున్నాను. ఐ వాంట్ టూ మేరీయూ....నన్ను పెళ్లి చేసుకోవటానికి అభ్యంతరమా-అంటాడు.." అని పెద్దగా నవ్వి, "ఏముంటుంది అభ్యంతరం? ఓ. కే. అనేశాను" అంది.

ఈ మాటు ప్రకాశం నవ్వలేదు. "భగవాన్! ప్రేమలో కూడా కల్తీయేనా!" అని మనసులో మూలిగాడు.